**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 07.06.2026** **సమయం: 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఫిట్ ఇండియా స్ఫూర్తితో, ఆరోగ్యకరమైన జీవనశైలికి సైక్లింగ్ అత్యంత అవసరమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈరోజు సైక్లింగ్ డే సందర్భంగా అన్నారు.
2. మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 1, 474 కోట్ల రూపాయల ఖర్చు కాగల పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం శంకుస్థాపన చేస్తారు.
3. తమ పార్టీ రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు.
4. రాగల రెండు, మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

.....................................................

**BICYCLE DAY:**

హైదరాబాద్‌లో ఈ రోజు , సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (SATG) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ఫిట్ ఇండియా స్ఫూర్తితో,

పర్యావరణ పరిరక్షణ , ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంలో సైక్లింగ్ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. కాలుష్యాన్ని, ట్రాఫిక్ రద్దీని తగ్గించి.. సుస్థిర నగరాల నిర్మాణానికి సైక్లింగ్ ఒక అద్భుతమైన మార్గమని పేర్కొన్నారు. ప్రజలందరూ తమ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌ను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ భారీ ర్యాలీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డితో పాటు భారీ సంఖ్యలో యువత, క్రీడాకారులు, సైక్లింగ్ ప్రేమికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- పిటిసి, హైదరాబాద్

**C.M. PROJECTS:**

మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం శంకుస్థాపన చేస్తారు. ఈసందర్భంగా 1 వెయ్యి 474 కోట్ల రూపాయల ఖర్చుకాగల మూడు వేర్వేరు అభివృద్ధిపనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఉప్పల్ భగాయత్ లో MMC కార్యాలయ భవనం, కంటోన్మెంట్ లో AOC రోడ్లు, ఎల్.బి.నగర్ లో వంతెన పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు.

-PN

**BJP RAMCHANDER RAO**

రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు భారతీయ జనతాపార్టీ కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఈరోజు మీడియా సమావేశంలో అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, ఇందుకు వ్యతిరేకంగా తాము ఆందోళనలను చేపడతామమని అన్నారు. నిన్న కొహెడ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి అనుచితవ్యాఖ్యలు చేశారని , వాటిని ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి వాడిన భాష అభ్యంతరకరమని ఆయన అన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులను తమ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో అడ్డుకుంటారని ఆయన అన్నారు. -MSM

**హరీశ్ రావు**

గోదావరి నది నీటి విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మౌనంగా ఉంటున్నదని బి.ఆర్.ఎస్ డిప్యూటీఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి-నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు పేరుతో పోలవరం నుంచి నీటిని ఏపీకి మళ్లించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.

-పిటిసి, హైదరాబాద్

## Gagana Viharam-AIR:

ఆకాశవాణి 90 సంవత్సరాల ప్రజాసేవా ప్రసారోత్సవాల సందర్భంగా , ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఈరోజు , గగన విజయం పేరుతో విశేష అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించింది. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ఈకార్యక్రమంలో అవధాని శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల సాహిత్ , సాహితీ వేత్తలు డాక్టర్ జి.యం.రామశర్మ, కంది శంకరయ్య, ఎ. భాను ప్రకాశ్, డాక్టర్ మండపాక మహేశ్వరి, ఆరవల్లి శ్రీదేవి, ముత్యంపేట గౌరీశంకరశర్మ, చిటితోటి విజయ కుమార్, రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి మరుమాముల దత్తాత్రేయశర్మ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి తెలంగాణ క్లస్టర్ హెడ్. బి. హరిసింగ్, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర ప్రోగ్రామ్ హెడ్ రమేష్ సుంకసారి, న్యూస్ హెడ్ ఎం.ఎస్. మహేష్, దూరదర్శన్ యాదగిరి ప్రోగ్రామ్ హెడ్ కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

-బికె, డెస్క్

## CANAL –NLG

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేలాది గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందించే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజక్టు హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులలో పూర్తినాణ్యత పాటించాలని,

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నల్లగొండ  జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

--PTC. NLG

## JOB MELA:

మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా..హైదరాబాద్‌లో  ఈ నెల 9న నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ నియామక కార్యక్రమాన్ని.. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ప్రారంభించనున్నారు.

-పిటిసి, హైదరాబాద్

## YADADRI-KISHAN REDDY:

యాదాద్రి భువనగిరి జిల్లాలోని, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని కేంద్రమంత్రి G. కిషన్ రెడ్డి ఈరోజు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి నిజాభిషేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు.

- పీ టీ సీ యాదాద్రి భువనగిరి

## మా కే నామ్ ఏక్ పెడ్

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు నల్గొండ జిల్లా కనగల్ మండలంలో విరివిగా మొక్కలు నాటుతున్నామని  బీజేపీ కనగల్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య తెలిపారు..  ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.....

**బైట్.... లక్ష్మయ్య,**

-Ptc, Nalgonda

**డెంగ్యూ-సిరిసిల్ల**

వర్ష కాలంలో ఎక్కువగా వ్యాపించే డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ సిక్కిరి దీప్తి చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ.......

**Sound byte Dr Deepthi.......**

...Ptc/Rajanna siricilla

**PLASTIC FREE SOCIETY:**

ప్లాస్టిక్ రహిత సమాజంతోనే ప్రకృతిని కాపాడుకోగలుగుతామని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు.. ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సంరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంపై శ్రీరాంపూర్ లో నిర్వహించిన సమావేశంలో జిఎం మాట్లాడారు.

........PTC/Manchiryal

చర్యలు తప్పవు:

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా రాత్రి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 84 మందిని గుర్తించి వారిపై చర్యలు చేపట్టామన్నారు.

–పిటిసి, రాజన్నసిరిసిల్ల

**వాతావరణం**

రాబోయే రెండు, మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ లోని కొన్ని ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ తో పాటు పలు రాష్ట్రాల నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని పేర్కొంది.

తెలంగాణలోని ఈ నెల 12 వరకు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణం కేంద్రం పేర్కొంది.

...డెస్క్

**బాలపురస్కార్ :**

పిల్లలు వివిధ రంగాలలో సాధించిన విశిష్ట విజయాలను గుర్తించి, ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి లక్ష్మీరాజం తెలిపారు. ఈ అవార్డుకు జిల్లాలో అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

..... పిటిసి, రాజన్నసిరిసిల్ల

**యాదాద్రికి భక్తజనం**

వేసవి సెలవులు ముగుస్తుండటంతో యాదగిరిగుట్టలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఈ రోజు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీ కారణంగా ఉచిత దర్శనానికి సుమారు మూడు గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంటన్నర సమయం పడుతోంది.

-పిటిసి యాదాద్రి భువనగిరి

**FISH PRASADAM:**

మృగశిర కార్తె ప్రారంభ వేళలను దృష్టిలోపెట్టుకుని రేపు రాత్రి 9 గంటలనుంచి చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ప్రారంభించనున్నారు.

..... Ptc, Hyd